మౌనంగా చూస్తూ ఉన్నా..మనసంతా ప్రేమే ఉన్నా

కనుపాపే కాదంటూ ఉన్నా..తనవైపే నే చూస్తున్నా

వెన్నెల్లోన మౌనం నన్నే అడిగింది..ఏమైంది ఏమంటూ

కన్నుల్లోన కడలి అలలై ఎగసింది..ప్రేమంటే బాధంటూ

ఆ వెలుగులోన నేను ఉండలేను ..ఏ పగలు కూడా నిను చూడలేను

నీకు ఎదురుపడక నేను నిలువలేను ..నీ ముందుకొచ్చి నే చెప్పలేను

ఈ నిజము దాచి నిను చేరలేను ..ఈ వాస్తవాలు నే చూపలేను

ఏ ఉదయమవని నడి రేయిలోన నేను ఉన్నా

వెన్నెల్లోన మౌనం నన్నే అడిగింది..ఏమైంది ఏమంటూ

కన్నుల్లోన కడలి అలలై ఎగసింది..ప్రేమంటే బాధంటూ

మౌనం లో మాటై రానా మనసంతా నీనైపోన

వేకువలో తూరుపులా నీ కోసం నేనున్న

తూరుపులో వేకువలా నా కోసం రావేల

వెన్నెల్లోన మౌనం నన్నే అడిగింది..ఏమైంది నీకంటూ

గుండెల్లోన కడలి అలలై ఎగసింది..ప్రేమంటే నువ్వంటూ

www.telugulyrics.org